A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 115 శనివారం నవంబర్ 11- 2023 పేజీలు 4. వేల :4 /



విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


# వైసీపీ.. పక్కా ప్లానింగ్‌తో.. జనంలోకి..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్10:

నాలుగున్నరేళ్ల అభివృద్ధి, సంక్షేమ పాలనపై భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది వైసీపీ. ఈ కార్యక్రమానికి వైసీపీ పెట్టిన పేరు.. 'వై ఏపీ నీడ్స్ జగన్'. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. అనే పేరుతో ఈ నాలుగున్నరేళ్ల పాటు ఏమేం చేశామో సవివరంగా చెబుతోంది అధికార పార్టీ. ఓవైపు ప్రతిపక్షాలు ఇంకా సన్నద్ధమయ్యే స్టేజ్‌లోనే ఉన్నాయి. మేనిఫెస్టో తయారు చేసే పనిలోనే ఉన్నాయి టీడీపీ, జనసేన. కానీ, జగన్ ప్రభుత్వం...

దాదాపు నాలుగున్నరేళ్లు పూర్తయ్యాయి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి. సో, చెప్పింది చేశామని చెప్పడానికి ఇక జనంలోకి వెళ్లాల్సిన సమయం వచ్చేసింది. ఇప్పటికే వై నాట్ 175 నినాదంతో పార్టీ శ్రేణులను ప్రజల్లోకి పంపారు సీఎం జగన్. ఇప్పుడు 99.5 శాతం నెరవేర్చిన పార్టీగా చెబుతూ మరింత దూకుడుగా ప్రజల్లోకి వెళ్తోంది వైసీపీ. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వర్గాలకు లబ్దిచేకూరేలా సంక్షేమాన్ని అందించామనే దీమాతో ప్రజల మధ్యకు వెళ్తోంది.

నాలుగున్నరేళ్ల అభివృద్ధి, సంక్షేమ పాలనపై భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది వైసీపీ. ఈ కార్యక్రమానికి వైసీపీ పెట్టిన పేరు.. 'వై ఏపీ నీడ్స్ జగన్'. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. అనే పేరుతో ఈ నాలుగున్నరేళ్ల పాటు ఏమేం చేశామో సవివరంగా చెబుతోంది అధికార పార్టీ. ఓవైపు ప్రతిపక్షాలు ఇంకా సన్నద్ధమయ్యే స్టేజ్‌లోనే ఉన్నాయి. మేనిఫెస్టో తయారు చేసే పనిలోనే ఉన్నాయి టీడీపీ, జనసేన. కానీ, జగన్ ప్రభుత్వం మాత్రం అత్యంత దూకుడుగా వరుస కార్యక్రమాలు ప్రారంభిస్తూ జనంలోకి వెళ్తోంది.


మొన్నటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో ఇంటింటికీ వెళ్లారు ఎమ్మెల్యేలు. ఆ తరువాత వెంటనే సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభించారు. ఈ బస్సు యాత్ర గురువారంతో తొలి విడత కూడా పూర్తి చేసుకుంది. ఓవైపు బస్సు యాత్ర జరుగుతుండగానే మరో కార్యక్రమానికి తెరతీసింది జగన్ సర్కార్. వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో గ్రామస్థాయి వరకు పార్టీని, లీడర్లను తీసుకెళ్తోంది. ఇప్పటికే జగనన్న సురక్ష పథకం కూడా ఓవైపు నడుస్తోంది. ఇలా.. ప్రవేశపెట్టిన ప్రతీ కార్యక్రమం జనంలోకి, గ్రామస్థాయి వరకు వెళ్లేలానే రూపొందించారు.

**మిగతాది 3లో...**



# పురందేశ్వరి గారు ఏం చదువుకున్నారో గానీ...!

## -: విజయసాయిరెడ్డి



ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తన విమర్శల దాడిని కొనసాగిస్తున్నారు. తాజాగా మరోసారి ఎక్స్ లో స్పందించారు. పురందేశ్వరి గారు ఏం చదువుకున్నారో ఏమో గానీ, ప్రజల తెలివితేటలపై ఆమెకు చాలా చులకన భావం ఉందని విజయసాయి పేర్కొన్నారు. అందుకే రాష్ట్రంలో మద్యం మృతులు 50 లక్షల మంది అంటూ దిగ్భ్రాంతి కలిగించే అబద్ధాన్ని అవలీలగా వదిలారని వెల్లడించారు. కంటి శుక్లం ఆపరేషన్ చేయించుకుని కుడి కంటికి కట్టు కట్టుకున్న బావగారి ఎడమ కంటిలో ఆనందం చూడడం కోసమే ఆమె ఇలాంటి అసత్యాలు వల్లిస్తున్నారని విజయసాయి తెలిపారు.

# ఏపీ ప్రజలకు ఏ నాయకుడు అవసరం..?

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 10:

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని సంబంధిత అధికారులు ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఎన్నికల్లో ప్రజాదరణ పొంది తిరిగి అధికారాన్ని దక్కించుకోడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కార్యాచరణ ప్రకటించారు. ఈ పరంపరలో సామాజిక సాధికారత బస్సుయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోంది.ఏపీకి మరోసారి జగన్ పరిపాలన ఎందుకు అవసరమో వివరించడానికి వైసీపీ గడపగడపకూ వెళ్లడానికి సిద్ధమవుతుంటే, వద్దే వద్దని ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా నినదిస్తున్నాయి. ప్రజాకోర్టులో ఎవరి వాదన వారిది. అంతిమంగా ప్రజాభిప్రాయమే ఫైనల్. అయితే ప్రజల మనసుల్లో ఏముందనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు.

ప్రజలు చాలా తెలివైన వాళ్లు. ఎన్నికల సమయంలో రాజకీయ నేతలు తమ ఇళ్లకు వచ్చి, ఏవేవో హామీలు ఇస్తారని వారికి బాగా తెలుసు. 151 సీట్లతో అధికారాన్ని దక్కించుకున్న వైసీపీకి, మరోసారి అధికారం వస్తుందా? రాదా? అంటే...ఎవరూ నమ్మకంగా చెప్పలేని పరిస్థితి. ఈ పరిణామం విజయమా? ఓటమా? అనేది ఆ పార్టీనే తేల్చుకోవాలి. **మిగతాది 3లో...**



# ప్రశాంత్ కిషోర్ జగన్‌ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 10:

జగన్ రెడ్డి గెలుపు కోసం పని చేసినందుకు ఆంధ్రతో పాటు బయట నుంచి తనకు తిట్లు వస్తున్నాయని ప్రశాంత్ కిషోర్ వాపోయిన వీడియో ఇటీవల వైరల్ అయింది., అంతకు ముందు ప్రభుత్వాల పనికి మాలిన విధానాలు, రాష్ట్రాలను దివాలా తీసే పథకాల గురించి మాట్లాడుతూ ఏపీని ఉదాహరణగా చూపించారు.మొత్తం పంచి పెడుతూ పోతే ఏపీలా అయిపోతుందని చెప్పారు. ఇదే తరహాలో పీకే వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు పూర్తిగా జగన్ రెడ్డికి వ్యతిరేకంగా ఉంటున్నాయి. జగన్ రెడ్డి పాలనా తీరుపై ఘోరమైన అభిప్రాయాన్ని బయట కూడా కలిగిస్తున్నాయి. నిజాగనికి పీకే కంపెనీ ఐ ప్యాక్ ఇప్పటికీ జగన్ రెడ్డి కోసం పని చేస్తోంది. అయినా ఎందుకు వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇదిగో ఆయన ప్రశాంత్ కిషోర్.. మనల్ని గెలిపిస్తున్నారు అని ఎన్నికలకు ముందు పార్టీ క్యాడర్ కు పరిచయడం చేశారు జగన్ రెడ్డి. గెలిచిన తర్వాత కూడా ఆయనే గెలిపించారని చాలా గౌరవం ఇచ్చారు. ఆయన అడగాలే కానీ.. ఎంత కావాలంటే అంత ఇచ్చి మళ్లీ స్ట్రాటజిస్ట్ గా పెట్టుకుంటారు. కానీ ఆయన దూరంగా ఉండి.. ఆయన కంపెనీతో మాత్రం పనులు చేయించుకుంటున్నారు. అందు కోసం ఇస్తున్న మొత్తం చాలా పెద్ద మొత్తమే. ఇంకా చెప్పాలంటే.. పీకే బీహార్ లో పాదయాత్ర చేయడానికి కూడా జగన్ రెడ్డి ఆర్థిక సాయం చేశారని చెబుతున్నారు. మరి ఎందుకు ఇప్పుడు పీకే హఠాత్తుగా ప్లేట్ ఫిరాయించి జగన్ రెడ్డికి మైనస్ అయ్యేలా ప్రకటనలు చేస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ సంస్థ ఐ ప్యాక్ పనితీరు విషయంలో జగన్ రెడ్డి పూర్తి అసంతృప్తిగా ఉన్నారని ఇటీవలి కాలంలో ప్రచారం జరుగుతోంది. ఈ కారణంగానే పీకే.., జగన్ రెడ్డికి హెచ్చరికలు పంపుతున్నారని అంటున్నారు. ప్రస్తుతం ఐ ప్యాక్ కు ఏపీ తప్ప మరో రాష్ట్రం లేదు. కేసీఆర్ కూడా తన ఒప్పందాన్ని క్యాన్సిల్ చేసుకున్నారు. సోషల్ మీడియా స్ట్రాటజీలు మాత్రమే ఐ ప్యాక్ ఇస్తోంది. ఏపీలోనూ పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ ఫలితం తేడా వస్తే ఐ ప్యాక్ ను హైర్ చేసుకునేందుకు మరో పార్టీ ముందుకు రాదు. ఇప్పుడంతా సునీల్ కనుగోలు హవా నడుస్తోంది. ఈ పరిణామాలు అన్నింటినీ ఊహించే పీకే%ూ% జగన్ రెడ్డిని .. లైట్ గా బ్లాక్ మెయిల్ చేస్తున్నారని భావిస్తున్నారు.



# స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ వాయిదా.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 10:

ఏపి హైకోర్టులో చంద్రబాబు స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసులో రెగ్యులర్ బెయిల్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. ఇప్పటికే ఈ కేసులో మెడికల్ గ్రౌండ్స్‌పై నాలుగు వారాల మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబు బయట ఉన్నారు.నవంబర్ 28 న మధ్యంతర బెయిల్ ముగుస్తుంది. ఇక ఇవాళ హైకోర్టులో ఇదే కేసుకు సంబంధించి, చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పై మరోసారి విచారణ జరగాల్సి ఉంది. అ కేసు విచారణనను ఈనెల 15కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది ఏపీ హైకోర్టు.

గత విచారణలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది హైకోర్టు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చంద్రబాబు రాజకీయ ర్యాలీలు చేయకూడదు. కేసుకు సంబంధించి ఎక్కడా మాట్లాడకూడదు. అయితే కంటి శస్త్ర చికిత్స, ఇతర మెడికల్ గ్రౌండ్స్‌పై ఇచ్చిన నాలుగు వారాల మధ్యంతర బెయిల్ గడువు మారో 18 రోజుల్లో ముగుస్తుంది. నవంబర్ 28 వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో చంద్రబాబూ మళ్ళీ లొంగిపోవాల్సి ఉంటుంది. ఈలోపు ఒకవేళ రెగ్యులర్ బెయిల్ వచ్చిన సుప్రీం కోర్ట్‌లో క్వాష్ అయిన ఈ కేసు లొ బాబుకు పూర్తిగా ఊరట లభించినట్లే అవుతుంది. దాంతో సుప్రీమ్ కోర్టు లో క్వాష్ పిటిషన్ పై హై కోర్ట్‌లో రెగ్యులర్ బెయిల్ పై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

ఈ ఏడాది సెప్టంబర్ తొమ్మిదో తేదీన చంద్రబాబు స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ అయ్యారు. 53 రోజులు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అప్పటి నుండి కింద కోర్టుల నుండి పై కోర్టుల వరకు ఈ కేసులో విచారణ జరుగుతూనే ఉంది. ఇప్పటికే మధ్యంతర బెయిల్ పై బయట ఉన్న చంద్రబాబు, కంటి ఆపరేషన్ చేపించుకున్నారు. మళ్ళీ ఇదే కేసులో రెగ్యులర్ బెయిల్‌పై విచారణ నేపథ్యంలో అటు టీడీపీ కార్యకర్తలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

గత విచారణలో మెరిట్స్‌లోకి వెళ్ళని హై కోర్ట్, కేవలం మెడికల్ గ్రౌండ్స్ పై మాత్రమే మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు విచారణలో మెరిట్స్‌పై విచారణ జరుగుతుందా లేదా క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వ్‌లో ఉన్న నేపథ్యంలో మళ్ళీ వాయిదా పడుతుందా అనేది ఆసక్తిగా మారింది. అనుకున్నట్టుగా విచారణను ఈనెల 15కి వాయిదా వేసింది ఏపీ హైకోర్టు. గత విచారణలో స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పై వాదనలు సుధీర్ఘంగా జరిగాయి. ఈ కేసులో మరింత ఆధారాలు సేకరించాల్సి ఉందని సీఐడీ తరుపు న్యాయవాదులు వాదించారు. చంద్రబాబుకు బెయిల్ ఇస్తే ఆధారాలు తారుమారు చేస్తారని బెయిల్ ఇవ్వొదంటు కోరారు.

మరో వైపు చంద్రబాబు తరుపు న్యాయవాదులు 2021 నుండి బాబుపై చేస్తున్నా ఆరోపణల్లో ఏలాంటి ఆధారాలు చూపించలేదంటూ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు చాలామందిని ఎగ్జామిన్ చేశారని, ఆధారాలు సేకరించారని, ఇంకేం గ్రౌండ్స్ విచారించాలి అంటూ వాదనలు వినిపించారు. 40 రోజులకు పైగా ఏ ఆధారాలు లేకుండానే చంద్రబాబును రిమాండ్ ఖైదీగా ఉంచారని బెయిల్ ఇవ్వాలంటూ కోర్టును కోరారు



# సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించిన కమల్ హాసన్.

ఆంధ్ర ప్రగతి విజయవాడ నవంబర్ 10:
లోకనాయకుడు కమల్ హాసన్ ప్రస్తుతం బెజవాడలో సందడి చేస్తున్నారు. శంకర్ డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న ఇండియన్ 2 మూవీ షూటింగ్ కోసం విజయవాడ వచ్చారు కమల్.పనిలో పనిగా సూపర్ స్టార్ విగ్రహాన్ని ఆవిష్కరించవలసిందిగా..ఆహ్వానం అందటంతో.. ఆయన వెంటనే ఒప్పుకున్నారు. సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని మరో సూపర్ స్టార్ కమలహాసన్ విజయవాడలో ఆవిష్కరించారు. నగరంలోని గురునానక్ కాలనీలో కృష్ణ విగ్రహాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు.ఇక ఈక్రమంలో.. ఈకార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ దేవినేని అవినాశ్ కూడా పాల్గొన్నారు. కమల్ తో కలిసి ఈ కార్యక్రమలో పాలు పంచుకున్నారు. ఇక ఈ సందర్భంగా అవినాశ్ మాట్లాడుతూ.. తెలుగు ప్రజల అభిమాన నటుడు కృష్ణ విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించినందుకు చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు.ఆయన వారసుడు మహేశ్‌బాబు సినీ రంగంలో తనదైన ముద్ర వేయడంతోపాటు సేవా రంగంలోనూ ముందున్నారని కొనియాడారు. షూటింగ్స్‌తో నిత్యం బిజీగా ఉండే కమలహాసన్



విజయవాడ వచ్చి కృష్ణ విగ్రహన్ని ఆవిష్కరించినందుకు సంతోషంగా ఉందని, విజయవాడ ప్రజలు, కృష్ణ, మహేశ్‌బాబు అభిమానుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు చెప్పారు.ఇక కమల్ హాసన్ కొన్ని రోజులు విజయవాడలోనే ఉండనున్నారు. ఆయన అసలు బెజవాడకు షూటింగ్ కోసం వచ్చారు. శంకర్ డైరెక్షన్ లో కమల్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ ఇండియన్ 2. ఈమూవీపై ఆడియన్స్ లో భారీగా అంచనాలు ఉన్నాయి. అయితే ఈసినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. దేశ విదేశాల్లో షూటింగ్ కంప్లీట్ చేసుకుని.. విజయవాడలో 8000 వేల మందితో ఇంపార్టెంట్ సీన్ ను తెరకెక్కిస్తున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా,విక్రయించినా చర్యలు తప్పవు.

### -నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమనిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.

### -నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. -నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి దీపావళి పండుగ పర్వదినాన్ని పుస్కరించుకొని నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం వద్దగల గవర్నమెంట్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేయుచున్న టపాకాయల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనికి చేశారు.ఈ సందర్భంగా టపాకాయల విక్రయ దారులకు సంబందిత అదికారులకు కొన్ని సూచనలు చేశారు. నంద్యాల జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి హెచ్చారించారు.

ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని విక్రయించాలని విక్రయదారులకు సంబందిత అదికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశించారు.

నంద్యాల గవర్నమెంట్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటును స్వయంగా షాప్ లకు మధ్య గా దూరాని కొలిపించి పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు.నిభందనల ప్రకారం ప్రభుత్వానికి తగిన రుసుము చెల్లించి అనుమతులు తీసుకోవాలి.గత సంవత్సరంలో జరిగిన లోపాలను వివరిస్తూ అలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చూసుకోవాలని ఎవరి షాప్ కు వారు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాలని ,లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నంద్యాల జిల్లాలో దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో,ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని పట్టణ ,మండల ప్రాంతాలలో ఓపెన్ హైస్కూల్ గ్రౌండ్ నందు మైదాన ప్రాంతాలలో ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.

నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.

ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.

వాటిలో విధులు నిర్వహించే వారికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా తయారుచేసినా వాటిని



వినియోగించినా అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వ అనుమతులు లేని షాప్ లపై ,నిల్వ ఉంచిన ప్రాంతాలపై ఆకస్మికదాడులు చేయడం జరిగిందని ఇంకా జరుగుచున్నదని అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ %--% 100,112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి జె.వి సంతోష్ , ఫైర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ యోగేశ్వర్ రెడ్డి , సి ఐలు ప్రభాకర్ రెడ్డి ,నరసింహులు ,ఇస్మాయిల్ ,సూర్యమౌళి గారు టపాకాయల విక్రయదారులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులకు హెచ్.ఆర్.సి నోటిసులు జారీ. బి టి ఎఫ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:
17.07.1990న టీచర్ గా ఉద్యోగంలో చేరి, చివరగా 06.06.2011న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కె. వెంకటాపురం, దేవనకొండ మండలం నకు బదిలీపై వెళ్లి పనిచేస్తూ 31.08.2020న రిటైర్డ్ అయినట్లు టీచర్ కోడూరు శంకర్ రెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి 17.03.2020న ఒక పదవీ విరమణ పర్మిషన్ ప్రోసిడింగ్స్ కూడా జారీ చేయడం జరిగిందని తెలిపారు.

రిటైర్డ్ టీచర్ కోడూరు శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేవనకొండ మండల విద్యాధికారి 2008 సంవత్సరం నుండి నా సేవ పుస్తకం (ఎస్.ఆర్) అప్డేట్ చేయకుండా పెండింగ్ పెట్టి, పనిచేసిన కాలానికి తన హోదాకు తగ్గట్లు జీతాలు మంజూరు చేయకుండా దాదాపుగా 35,00,000/- (అక్షరాల ముప్పై అయిదు లక్షల రూపాయలు పైగా) ఆర్థికంగా నష్టం చేసి అప్పుల పాలు అయ్యేలా చేశారని, అంతేకాకుండా పెన్షన్ మరియు పెన్షన్ బెనిఫిట్స్ కూడా సకాలంలో మంజూరు చేయకుండా బుద్ధిపూర్వకంగా వేధించారని, పెన్షన్ బెనిఫిట్స్, మరియు 37 నెలల పెన్షన్ మంజూరు చేయకుండా బుద్ధిపూర్వకంగా వేధించారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

తనకు జరిగిన అన్యాయంపై పలుమార్లు మండల, జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసిన కూడా పట్టించుకోలేదని, బహుజన టీచర్స్ ఫెడరేషన్ సహకారంతో సెప్టెంబర్ 22వ తేదీన ఆధారాలతో మానవ హక్కుల సంఘం కర్నూలు లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

స్పందించిన మానవ హక్కుల సంఘం చైర్మన్ వారు నవంబర్ 16వ తేదీన హాజరు కావాలని మండల, జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక



జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.

జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ 39 నెలలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రిటైర్డ్ టీచర్ కోడూరు శంకర్ రెడ్డి కి మంజూరు కావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ అనగా అరియర్స్, పెన్షన్, పెన్షన్ బెనిఫిట్స్ ఇకనైనా మంజూరు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని మండల, జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నునాశనం చేస్తున్న టపాకాయల కేంద్ర్రాలను ఎత్తివేయకపోతే ప్రజా ఉద్యమ చేస్తాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:
నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం గుంతలు వేసి గ్రౌండ్ ను నాశనం చేస్తున్న టపాకాయల కేంద్రాలను తక్షణమే ఎత్తివేయకపోతే కాలేజీ గేట్లు వేసి అడ్డుకుంటాం.నంద్యాల ఆర్డీవో శ్రీనివాసులుకు పిర్యాదు చేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐవైఏఎన్ అధ్యక్షులు పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు రఫీ, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్నటువంటి టపాకాయల కేంద్రాల ద్వారా గుంతలు ఏర్పడి,టపాకాయలు అమ్మే సందర్భంగా వివిధ వ్యర్థాల వల్ల కళాశాల మైదానం నాశనం అయ్యేటువంటి పరిస్థితి నెలకొంటుందని వారన్నారు. అయితే ప్రతిరోజు వేలమంది నిరుద్యోగులు, వాకర్స్, మరియు వివిధ శాఖల్లో పని చేస్తున్నటువంటి ప్రభుత్వ అధికారులు అందరూ కూడా వినియోగించుకున్నటువంటి డిగ్రీ కళాశాల మైదానాన్ని టపాకాయల కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా పూర్తిగా గ్రౌండ్ ను నాశనం చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు ఉదయం టపాకాయల కేంద్రాల వద్దనే వాకర్సు, నిరుద్యోగులు, ప్రజలతో విద్యార్థి యువజన సంఘాల నేతలు నిరసన తెలియజేసినప్పటికీ అధికారులు ఎందుకు స్పందించలేదని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా దాదాపుగా ఒక నెల రోజులుగా ఎటువంటి వాహనాలు లోపలికి రాకూడదని అలారావడం వల్ల గ్రౌండ్ దెబ్బతింటుందని చెబుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణానికి ఉన్నటువంటి మూడు గేట్లను పూర్తిగా మూసివేసి మూడు హాస్టల్లో 500 మంది హాస్టల్ విద్యార్థులను చాలా ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని, అంతేకాకుండా రాత్రిపూట హాస్టల్ విద్యార్థులకుసైకిల్, బైక్ లోపల రావడానికి లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులు తమ బైక్ లను సైకిలను కూడా పోగొట్టుకోవడం జరిగిందని ఇలా విద్యార్థుల పట్ల మొండిగా వ్యవహరించినటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గారు ఈరోజు ఒక లక్ష రూపాయలు ఇచ్చారని నేపథ్యంలో టపాకాయల కేంద్రాలు పెట్టుకోవడానికి ఏ విధంగా అనుమతులు ఇచ్చారని వారు ప్రశ్నించారు. డబ్బిస్తే గ్రౌండ్ను ఏ విధంగా అయినా వాడుకోవచ్చా డబ్బు ఇవ్వనటువంటి దళిత గిరిజన విద్యార్థుల పైన గేట్లు ఓపెన్ చేయకుండా చిన్నచూపు చూస్తారా? అని వారు ప్రశ్నించారు. కావున తక్షణమే అధికారులు స్పందించి నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని నాశనం చేస్తున్నటువంటి టపాకాయల కేంద్రాలను తక్షణమే ఎత్తివేయాలని, నిత్యం విద్యార్థులకు అందుబాటులో గేట్లు తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నంద్యాల ఆర్డీవో శ్రీనివాసులు కువివిధ సంఘాల నేతలు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. లేనిపక్షంలో రేపు వాకర్స్, గ్రౌండ్లో ప్రాక్టీస్ చేస్తున్నటువంటి నిరుద్యోగులు, హాస్టల్ విద్యార్థులతో టపాకాయల కేంద్రాల వద్దనే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

# సమాజ శ్రేయస్సు కోసం ఎమ్మెల్యేగా పోటీ

### - ఆర్ పి ఐ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి దుర్గేష్

(ఝరాసంగం సమాజ శ్రేయస్సు కోసం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా ఆశీర్వదించాలని ఆర్ పి ఐ పార్టీ అభ్యర్థి మర్రి దుర్గేష్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జహీరాబాద్ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. నియోజకవర్గం లో ఉన్న ఐదు మండలాలకు ప్రతి మండలానికి నా సొంత వ్యాపారంలో నుండి మండలానికి కోటి రూపాయలు ఖర్చు పెడతాను ప్రభుత్వ స్కూల్స్ మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ కు మరియు అన్ని గ్రామాలలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలకు నా వంతు కృషి చేస్తాను కావున నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. అందరూ అభివృద్ధి చెందాలంటే ఐదేళ్లకోసారి అధికార మార్పిడి జరగాలని, ఒక్క ఐదు సంవత్సరాల నాకు అధికారం ఇస్తే, అందరి సమన్వయంతో మంత్రం నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని, బీసీ బహుజన రాజ్యాధికారం రావాలంటే, సామాన్యులైన సమాజ సేవకులు కావాలని ఆయన తెలిపారు.

# గోవుల సంరక్షణ బాధ్యత పై చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:
నంద్యాల పట్టణంలో గత కొన్ని నెలలుగా రోడ్లపై అడ్డంగా ఉంటున్న గోవులతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు, ప్రమాదాల బారిన పడడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో గోవులను వాటి యజమానులు తీసుకెళ్లాలని మున్సిపల్ కమిషనర్, పోలీసు అధికారుల సమక్షంలో పలుమార్లు గోవుల యజమానులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని తెలియజేసి హెచ్చరికలు చేయడం జరిగింది. అయితే ఆయా గోవుల యజమానులు కొందరు గోవులను తీసుకువెళ్లి వారి సంరక్షణలో ఉంచుకోవడం జరిగింది. అయినా కూడా దాదాపుగా 100కు పైగా గోవులను, గోవుల యజమానులు తీసుకువెళ్లకపోవడంతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో తాత్కాలిక గోశాల ఏర్పాటుచేసి వాటి బాధ్యతను దాతల సహకారంతో చేపట్టడం జరిగింది. వీటిని గోషాలకు తరలిస్తున్నామని ప్రభుత్వ నిబంధనల మేరకు వాటిని సంరక్షిస్తామని కమిషనర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి గోవులను సంరక్షించే బాధ్యతను, వాటిపై ఆసక్తి ఉన్న వారికి అప్పజెప్పాలన్న మంచి సంకల్పంతో బండి ఆత్మకూర్ మండలంలోని నెమళ్ళకుంట, నారపురెడ్డికుంట, నాయుని చెరువు గ్రామాలలో ఉన్న వారికి గోవుల సంరక్షణ బాధ్యతను అప్పగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ... నంద్యాల పట్టణంలో గోవులు రోడ్లపై ఉంటూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులను కలిగిస్తూ ప్రమాదాలకు కారణం అవుతూ, అవి కూడా ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. అలాగే గోవులు వాటి ఆహారం కోసం ప్లాస్టిక్ మరియు ప్రాణాంతకమైన ఆహార పదార్థాలను తిని మృతి చెందడం, రోగాల బారిన పడటం ఎంతో బాధగా వుంటుందన్నారు. అయితే ఈ గోవులను సంరక్షించాలని సంకల్పంతో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణను చేపట్టి వాటిని ఆసక్తిగల వారికి అప్పజెప్పి సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం



జరిగిందన్నారు. ఇందులో భాగంగానే బండి ఆత్మకూరు మండలం, మహానంది మండలాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని తెలిపారు. నెమ్మలకుంట, నారాపురెడ్డి కుంట నాయునిచెరువు గ్రామాలలోని వారికి గోవులను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి వారికి అప్ప చెప్పడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఎక్కడైనా గోవుల యజమానుల సంరక్షణలో లేని వాటిని తమకు అప్పజెప్పాలని వాటిని ఆసక్తి గల వారికి అప్పజెప్పి వాటిని



సంరక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సభ్యులు మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, నంద్యాల మూడవ పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, శంకర్ రెడ్డి ,నాగ నంద రెడ్డి, బాల ఉసేని, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వైసీపీ.. పక్కా ప్లానింగ్‌తో.. జనంలోకి..!

ప్రతి ప్రోగ్రామ్‌లోనూ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందో చెప్పడమే ప్రధాన ఉద్దేశం. ఓవైపు అధికార పార్టీ జెట్ స్పీడ్‌లో వెళ్తుంటే.. ప్రతిపక్ష పార్టీలు మాత్రం జనంలో కనిపించడం లేదు అన్న విమర్శలు ఎదుర్కొంటున్నాయి. ఇంతకీ ఈ కార్యక్రమం ఉద్దేశం ఏంటంటే? సింపుల్.. ఈ నాలుగున్నరేళ్ల జగన్ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన పురోభివృద్ధిని అందరికీ వివరంగా చెప్పడమే. ఆంధ్రప్రదేశ్‌లోని ఒక కోటి 60 లక్షల కుటుంబాల్లో దాదాపు కోటి 40 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలు అందాయని చెబుతోంది సర్కార్.

అలా లబ్ధి పొందిన వారి దగ్గరకి వెళ్లడమే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉద్దేశం. ప్రతీ ఇంటికి వెళ్లి, ప్రతి పౌరుడిని కలిసి, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వాళ్లకి చేకూరిన లబ్ధిని వారికే వివరిస్తారు. పల్లె ప్రజలకు ఏమేం పథకాలు తెచ్చారు, ఎంతమంది లాభపడ్డారో ఇప్పటికే ఈ కార్యక్రమం ద్వారా వివరిస్తున్నారు కూడా. అలాగే పట్టణాలు, నగరాలలో ఏయే పథకాల ద్వారా ఎంత మంది లబ్ధి పొందారనే వివరాలను ప్రజల ముందు పెడుతున్నారు.

గ్రామ, వార్డు సచివాలయాల వద్ద సంక్షేమ అభివృద్ధి బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. వాలంటీర్లు వారి పరిధిలో ఉన్న ప్రాంతాల్లో రోజుకు 15 ఇళ్ల చొప్పున సందర్శించి జగన్ ప్రభుత్వం వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తున్నారు. ఒక్కో కుటుంబానికి ఎలాంటి లబ్ధి చేకూరింది, ఆ గ్రామానికి ఎంత మేలు జరిగిందో లెక్కలతో సహా చెబుతున్నారు. ఈ ప్రోగ్రామ్ ఒక్కో గ్రామ సచివాలయం పరిధిలో ఐదు రోజులు, వార్డు సచివాలయం పరిధిలో ఏడు రోజుల పాటు నడుస్తుంది.

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా 24 పేజీలతో ఓ బుక్‌లెట్ తయారుచేయించారు. ఇందులో ఒక్కో కుటుంబానికి అందిన పథకాలు, వాటి వల్ల జరిగిన లబ్ధి వంటి వివరాలున్నాయి. ఈ ప్రభుత్వం వల్ల మంచి జరిగిందని నమ్మితే.. తనకు మద్దతుగా నిలవాలని చెబుతున్నారు జగన్. ఈ బుక్‌లెట్‌లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలన్నీ ఉన్నాయి. వీటిని వాలంటీర్లు ఇంటింటికీ తీసుకెళ్తున్నారు. వీటితో పాటు గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణలు, ఇంటింటి ప్రచారాలు, రాష్ట్రవ్యాప్తంగా చర్చా వేదికలు ఇప్పటికే మొదలుపెట్టారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మేలుపై ప్రజాతీర్పు పేరుతో కార్యక్రమాలు కూడా ఉండబోతున్నాయి. సచివాలయాల వద్ద రియల్ డెవలప్‌మెంట్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేశారు. మ్యానిఫెస్టోలో చెప్పినట్టు దాదాపు 99.5 శాతం హామీలు పూర్తి చేశామని గడపగడపకు వెళ్లి చెబుతున్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 19 వరకు గ్రామగ్రామాన జరుగుతుంది.

ఓ వైపు సంక్షేమ పథకాల గురించి చెబుతూ.. ఏపీ అభివృద్ధిపైనా ప్రచారం చేస్తున్నారు వైసీపీ నేతలు. జీఎస్‌డీపీలో.. ఏపీ నెంబర్ వన్ స్థానానికి చేరడం, తలసరి ఆదాయంలో 9వ స్థానంలో ఉండడం, రాష్ట్రంలో 4 లక్షల 93 వేల ఉద్యోగాలను భర్తీ చేయడాన్ని వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వివరిస్తున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయనంత సంక్షేమాన్ని, అభివృద్ధిని చేసిందని నమ్ముతోంది జగన్ ప్రభుత్వం. చేసిన మంచిని ప్రజలకు వివరించేందుకు సామాజిక సాధికార బస్సు యాత్ర చేపట్టింది.

గురువారంతో తొలి విడత యాత్రను పూర్తి చేసుకుంది కూడా. ఈ సామాజిక బస్సు యాత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను కవర్ చేసేలా డిసెంబర్ చివరి వరకు ఈ యాత్ర జరిగేలా షెడ్యూల్ చేశారు. ఈ నాలుగున్నరేళ్లలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు రాజకీయంగా పదవులు కట్టబెట్టడం నుంచి అందిన సంక్షేమ పథకాల వరకు అన్నిటినీ లీడర్లు వివరిస్తున్నారు. ప్రతిరోజూ రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో మూడు బహిరంగ సభలు పెడుతున్నారు. రోజుకు 3 నియోజకవర్గాల్లో పర్యటిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్ చేసిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు వైసీపీ నేతలు.

జగనన్న సురక్షతో ఆరోగ్యం..

ఇక జగనన్న సురక్ష పేరుతో ప్రతి గడపకు వెళ్తోంది ప్రభుత్వం. కుటుంబంలో ఎవరైనా ఆరోగ్య సమస్యలతో ఉంటే.. వారికి నయం అయ్యేంత వరకూ చేదోడుగా ఉండడమే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశం. ఈ కార్యక్రమం ద్వారా డాక్టర్లు ప్రజల దగ్గరికే వెళ్లి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్నారు. తీవ్రమైన వ్యాధులతో బాధపడే వారిని గుర్తించి.. పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఏఎన్ఎంలు, రీజనల్ మెడికల్ ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు కూడా చేస్తున్నారు. మరోవైపు, ఆరోగ్య శిబిరాలను కూడా స్టార్ట్ చేశారు. ఈ శిబిరాలకు వచ్చిన వారికి అవసరమైన వైద్య పరీక్షలు చేసి, మెడిసిన్స్ కూడా ఉచితంగా ఇస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేలో భాగంగా బీపీ, షుగర్, మూత్ర, హిమోగ్లోబిన్, మలేరియా, డెంగ్యూ, కఫం వంటి ఏడు రకాల పరీక్షలను ఉచితంగానే చేస్తున్నారు. సెప్టెంబర్ 30న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో.. ఒక కోటి 44 లక్షల కుటుంబాల్లోని వారికి స్క్రీనింగ్ పూర్తి చేశారు. అంటే.. అర్బన్ ఏరియాల్లో 91 శాతం, రూరల్ ఏరియాల్లో 94శాతం స్క్రీనింగ్ పూర్తైంది. ఆరున్నర కోట్ల ర్యాపిడ్ పరీక్షలు చేశారు.

కార్యక్రమం ఏదైనా సరే.. జనం మధ్యలోకి వెళ్లడం, ఎమ్మెల్యేలు, మంత్రులను ప్రజల్లోనే ఉండేలా చేయడమే వీటి అసలు ఉద్దేశం. ఈ పని విజయవంతంగా నిర్వహిస్తున్నారు సీఎం జగన్. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో మొదలుపెట్టి.. బస్సు యాత్ర మీదుగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వరకు వచ్చారు. ఈ టెంపో అక్కడితోనే ఆగదు. జనవరి నుంచి పథకాలకు నిధులు మంజూరు చేసే కార్యక్రమం జోరుగా సాగబోతోంది. అంటే.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన తరువాత.. అప్పుడు మేనిఫెస్టో తీసుకొస్తారు. ఆ తరువాత నుంచి కొత్త మేనిఫెస్టో ప్రచారం మొదలవుతుంది. మొత్తంగా.. ఎన్నికల వరకు పక్కా ప్లాన్‌తో దూసుకెళ్తోంది వైసీపీ. మరి ప్రతిపక్షాలు అధికార పార్టీ స్పీడ్‌ను ఎంత వరకు అందుకుంటాయో చూడాలి.

# ఏపీ ప్రజలకు ఏ నాయకుడు అవసరం..?

రాజకీయ పార్టీలేవైనా ఎప్పటికీ తమకే అధికారం వుండాలని కోరుకుంటుంటాయి. అయితే ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ఓటర్లు తీర్పు ఇస్తుంటారు. తమ జీవితాల్లో వెలుగు నింపుతారనే ఆశతోనే ప్రజలు ఆదరిస్తుంటారు. ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పరిపాలన సాగించి వుంటే ప్రజలు ఎప్పటికీ తిరస్కరించరు. ప్రజలు మొట్టమొదట తమకు మేలు కంటే కీడు చేయకూడదని పాలకుల నుంచి కోరుకుంటుంటారు. ఆ తర్వాత ప్రశాంతంగా జీవనం సాగించే పరిస్థితుల్ని నెలకొల్పే పాలకుడై వుండాలని ఆశిస్తారు.

పరిపాలన అంటే ఒక యుద్ధంలా కాకుండా సాఫీగా సాగిపోవాలని కోరుకుంటారు. ఫలానా నాయకుడు అధికారంలో వుంటే, నిత్యం ఘర్షణ వాతావరణం వుంటుందనే భావన మనసుల్లోకి వస్తే మాత్రం ఎన్నికల్లో తిరస్కరిస్తారు. అంతేకాదు, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినప్పటికీ, కృతజ్ఞత విషయానికి వస్తే ప్రజల మనసుల్ని అర్థం చేసుకోవాల్సి వుంటుంది. ఏ మనిషైతే తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పుడు, అలాంటి కుటుంబానికి సంక్షేమ పథకాలు ఊపిరి పోస్తే, జీవితాంతం తప్పకుండా కృతజ్ఞతతో వుంటారు.

ఉదాహరణకు వైఎస్సార్ హయాంలో రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజురీఎంబర్స్‌మెంట్, 108, 104 వాహనాలు తదితర పథకాల్లో వల్ల లబ్ధి పొందని కుటుంబాలుండవు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో ఆత్మహత్యలే శరణ్యమని భావించిన తరుణంలో ప్రతి రైతుకూ రుణమాఫీ మాటల్లో చెప్పలేనంత ఊరట. అలాగే ఉచిత విద్యుత్ వల్ల ఎన్నో రైతు కుటుంబాలు భారీ మొత్తంలో బిల్లుల నుంచి ఉపశమనం పొందాయి.

ఆరోగ్యశ్రీ కింద ఎన్నో వేల కుటుంబాలు ఉచితంగా గుండె ఆపరేషన్లు, ఇతరత్రా జబ్బులకు కార్పొరేట్ వైద్యాన్ని పొంది ప్రాణాలు దక్కించుకున్నాయి. ఇక 108 వాహనం గొప్పతనం గురించి సాక్ష్యాత్తు సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీలో చెప్పి, ఆ పథకాన్ని కొనసాగిస్తున్నట్టు ప్రకటించారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన వైఎస్సార్ నిర్మించి రైతులకు పంటలతో పాటు, వారి భూములకు మంచి రేట్లు వచ్చేలా పాలన సాగించారు.

అయినప్పటికీ వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి 2009లో ప్రజలు పాస్ మార్కులు మాత్రమే వేశారు. ఇప్పుడు జగనే రాష్ట్రానికి ఎందుకు అవసరమో చెప్పడానికి వైసీపీ సైన్యం ప్రజాక్షేత్రంలోకి వెళుతోంది. ఈ కార్యక్రమం మంచిదే. అయితే జగన్ సీఎం కావాల్సిన అవసరం వైసీపీకి వుందేమో కానీ, జనాలకు కాదని ప్రతిపక్షాలు కౌంటర్ ఇస్తున్నాయి. గత కొన్నేళ్లుగా చంద్రబాబు పాలనను పౌర సమాజం చూసింది. చంద్రబాబు పాలనలో చెప్పుకోతగ్గ ఏ ఒక్క పథకం అమలు కాలేదు. అయితే అభివృద్ధికి , ఐటీ రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా చంద్రబాబు గురించి టీడీపీ ప్రచారం చేస్తోంది.

ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీకి ఎలాంటి నాయకుడు అవసరం అనేది పెద్ద ప్రశ్న. ఎందుకంటే పలు దఫాలు చంద్రబాబు ప్రజా తిరస్కరణకు గురయ్యారు. మళ్లీమళ్లీ తానే ప్రత్యామ్నాయ నాయకుడిగా చంద్రబాబు ప్రజల ముందుకు రావడం గమనార్హం. జగన్ ఐదేళ్ల పాలన, అలాగే చంద్రబాబు 14 ఏళ్ల పాలన...వీరిలో ఎవరు సరైన నాయకుడో ప్రజలు తీర్పు ఇవ్వాల్సి వుంటుంది. విస్తృత ప్రజాప్రయోజనాలను నెరవేర్చే నాయకుడికే అధికారం దక్కుతుంది. టీడీపీ, వైసీపీ నాయకుల అవసరాలను తీర్చడానికి వారి అధినేతలకు జనం అధికారం కట్టబెట్టరు.

ఎవరైతే తమ ఆకాంక్షలకు తగ్గట్టు పాలన సాగిస్తారనే నమ్మకాన్ని కలిగిస్తారో, వారికే అధికారం దక్కుతుంది. తమ ప్రతీకారాలు, సంపద కోసం పాలన సాగించారనే అభిప్రాయాన్ని కలిగించినట్టైతే ఇంటికి సాగనంపడానికి ప్రజలు వెనుకాడరు. నాయకుల కోరికలు తీర్చడానికి ప్రజలేమీ అమాయకులు కారు. తమకు ఏ నాయకుడు పాలకుడైతే బాగుంటుందో ఒకటికి పదిసార్లు ఆలోచించే ఈవీఎంలో బటన్ నొక్కుతారు. నాయకులు పాలకులు కావాలంటే ప్రజల మనోభావాలకు తగ్గట్టు వ్యవహరించడం ఒక్కటే మార్గం. ఇంతకు మించి అధికారాన్ని దక్కించుకోడానికి షార్ట్ కట్ విధానాలేవీ లేవు

## రైతు నగరం మధ్యలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైన్ షాప్ పర్మిషన్ రద్దు చేయాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:

నంద్యాల పట్టణంలోని నూనెపల్లి దగ్గర ఉన్న భగత్ సింగ్ కాలనీ దగ్గర గత సంవత్సరం 99 హొటల్ నిర్మించాలని అద్దెకు తీసుకొని ఇప్పుడు లాభాలు రాలేదని వైన్ షాప్ నిర్వహిస్తామని మరవదులు చేపట్టారు. కానీ అక్కడ నివసించే ప్రజలు బాబోయ్ మేము నివసించే ఇండ్లకు దగ్గర వైన్ షాపులు మాకొద్దు ఆవేదన పడుతున్నారు. అని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ దృష్టికి రావడంతో ఆ ప్రాంతం వెళ్లి తిరిగి సర్వే చేసి అనంతరం షాపు యజమాని దగ్గరికి వెళ్ళాము. అక్కడికి వెళితే మేము ప్రభుత్వం ఒక్క రూపాయి టెండర్ కి వేసాము మాకు వైన్ షాప్ పరిమిషన్ వచ్చింది నూనెపల్లి దగ్గర ఉన్న వైన్ షాప్ ఎత్తివేసి మేము ఇక్కడ పెడుతున్నాము ఏమన్నా అంటే మీకు గోడ కట్టిస్తున్నాము అని కల్లబొళ్ళు మాటలు చెబుతున్నారు. కానీ అక్కడి ప్రజలు ఇక్కడ మీరు వైన్ షాప్ పెడితే మాకు తీవ్రంగా ఇబ్బంది అవుతుంది. ఇక్కడే కూర్చొని తాగుతారు ఇటువైపే ప్రజలు వాకింగ్ కి వెళ్తుంటారు చిన్నపిల్లలు తిరుగుతుంటారు. పక్కనే కూరగాయలు తీసుకోవడానికి వెళ్తున్నారు షాపింగ్ చేసుకోవడానికి వస్తున్నారు. ఇక్కడ మీరు వైన్ షాప్ పెడితే మాకు తీవ్రంగా ఇబ్బంది పడుతుందని వారు ఆవేదన తెలిపిన కూడా ఇక్కడి నుంచి మేము తీసివేయము మీకు ఎవరో చెబితే వచ్చారు అంటూ ప్రజలపై యజమాని మండిపడ్డారు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ ఆయన ప్రజలపై మండిపడుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఒకటే అడుగుతున్నాము ప్రజలు నివసించే ప్రాంతంలో గుడికి దగ్గరగా ఉన్న ప్రాంతంలో వైన్ షాప్ పెట్టుకోవడానికి ఏ విధంగా పర్మిషన్ ఇస్తారు అంటూ అధికారులు నిలదీస్తున్నామని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ ఎస్ఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి మధుకిరణ్ తెలిపారు. తక్షణమే అక్కడి నుంచి వైన్ షాప్ ఎత్తి ఎడల ప్రజల్ని కలుపుకొని కలెక్టర్ ఆఫీస్ ఎదుట ఆందోళనను చేపడతామని వెంటనే షాప్ యజమాని అక్కడి నుంచి వేరే చోట పెట్టుకునేలా పరిమిషన్ ఇవ్వాలని ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నామని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు గోపాల్, మహేష్, సంజయ్, మధు, నవీన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో తంబళ్లపల్లె నెంబర్ వన్..

### -ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి తంబళ్లపల్లె నవంబర్ 10:

అన్నమయ్య జిల్లాలో వైఎస్సార్ సీపీ నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్ర గ్రాండ్ సక్సెస్ అయ్యింది. అశేష జనవాహినితో బస్సు యాత్ర సాగింది. బస్సు యాత్రలో భాగంగా మొదట తంబళ్ల పల్లె నుంచి మెలకల చెరువు రైల్వే స్టేషన్ వరకు 1000 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కు నివాళ్లు అర్పించిన అనంతరం ప్రారంభమైన బస్సు యాత్ర రైల్వే జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ వద్దకు చేరుకుంది. శుక్రవారం నాడు సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైన బస్సు యాత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వంలో ఏం జరగలేదో చెప్పమంటే నోరు ప్రతి పక్షం కూడా ఆలోచించి మాట్లాడుతుందని అన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకుని ఉమ్మడి అభివృద్ధి చెందుతున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తంబళ్లపల్లె నెంబర్ వన్ గా నిలిచిందని పేర్కొన్నారు. సామాజిక సాధికార యాత్రను ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మన ప్రభుత్వం తాము ఎమ్మెల్యేలు కాదని కార్యకర్తల్లో ఒక్కరు మాత్రమే అన్నారు. తంబళ్లపల్లెకు ఏం కావాలని లెటర్ ఇచ్చినా సీఎం జగన్ కాదనలేదని తక్షణమే మంజూరు చేసిన జగన్ కు వచ్చి ఎన్నికల్లో మరింత మెజార్టీతో గిఫ్ట్ ఇద్దామని సూచించారు.

రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక సాధికార యాత్ర బడుగు వర్గాల విజయ యాత్ర అని సీఎం జగన్ బస్సు యాత్రలో లేకపోయినా ఆయన సైనికులే విజయ యాత్రను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే, అంబేద్కర్ కలలుగన్న సామాజిక విప్లవాన్ని సీఎం జగన్ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా నిజం చేస్తున్నారని పేర్కొన్నారు. తంబళ్లపల్లె సామాజిక సాధికార యాత్రలో మంత్రి మేరుగ మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను చేయిపట్టుకుని నడిపస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని కొనియాడారు. మనమంతా సమాజంలో ఉన్నతంగా ఎదగాలని చూస్తుంటే చంద్రబాబు మాత్రం బీసీల తోకలు కత్తిరిస్తాం.. బీసీలు జడ్జిలుగా పనికిరారంటూ కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు రాసిన బీసీ ద్రోహి అని మండిపడ్డారు. 2014 లో చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయలేక మేనిఫెస్టోను చించేశారని విమర్శించారు. ఇదే రీతిలో మరో సారి ప్రజలను మోసం చేసేందుకు దుష్టచతుష్టం సిద్ధమవుతోందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అన్న చంద్రబాబు మనమెలా ఓట్లేస్తామన్నారు. మనం ఆర్థికంగా.. సామాజికంగా ఎదగాలంటే జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. మంత్రి మాట్లాడుతున్న సందర్భంగా బహిరంగ సభ ఎదురుగా రోడ్డు మీద అబులెన్సు రాగా మన జగనన్న పంపిన అంబులెన్సు ప్రాణాలు కాపాడేందుకు వెళుతోంది దారి వదలాలని ప్రజలుకు సూచించారు. అంబులెన్సు వెళ్లే వరకు ప్రసంగం ఆపి అంబులెన్సును అక్కడి నుంచి పంపిన తరువాత ప్రసంగాన్ని ప్రారంభించారు.




## ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:


నంద్యాల పట్టణం నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రైతు నగరం వెళ్లే దారిలో శుక్రవారం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రాన్ని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో నాణ్యమైన ఔషధాలను తక్కువ ధరల్లో లభ్యం అయ్యే జనరిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఔషధాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా జనరిక్ మందుల కేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. జనరిక్ ఔషదాల పై ప్రజలు ఎటువంటి అపోహలకు గురికారాదని, మార్కెట్ నందు లభ్యమయ్యే బ్రాండెడ్ మందులతో సమానంగా వీటి తయారీ ఉంటుందని, జనరిక్ మందుల ధరలు మార్కెట్ మందుల ధరలతో పోల్చితే 90శాతం వరకు తక్కువ ధరలో లభిస్తాయని తెలిపారు. జనరిక్ మందులను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ మూడవ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి అనిల్ అమృతరాజ్ రత్నబాబు చౌదరి సాయిరాం రెడ్డి భక్తుల నాగేశ్వరరావు నరసింహులు మరియు జనరిక్ మెడికల్ స్టోర్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.



# పూజా.. ఇది నిజమా?

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకొన్న అందాల భామ పూజా హెగ్డే. ఈ అమ్మడు చివరిగా తెలుగులో రాధేశ్యామ్ మూవీలో నటించింది. హిందీలో సల్మాన్ ఖాన్ కి జోడీగా చేసిన మూవీ ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకి వచ్చి డిజాస్టర్ అయ్యింది. ప్రస్తుతం చేతిలో చెప్పుకోదగ్గ ప్రాజెక్ట్స్ అయితే లేవు. సంపత్ నంది దర్శకత్వంలో సాయి ధరమ్ తేజ్ హీరోగా తెరకెక్కుతోన్న మూవీ కోసం పూజా హెగ్డేని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ ఏడాది రెండు సినిమాలలో పూజా హెగ్డే ఛాన్స్ లు కోల్పోయింది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న గుంటూరు కారం సినిమాలో హీరోయిన్ గా ముందు పూజా హెగ్డేని అనుకున్నారు. అయితే షూటింగ్ స్టార్ట్ అయ్యే సమయానికి ఆమె డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో శ్రీలీలతో రిప్లేస్ చేయడం జరిగిందని నిర్మాత నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ నుంచి కూడా పూజాని తప్పించారు. అయితే ఆమె రెమ్యునరేషన్ కూడా ఈ సినిమాల నుంచి తొలగించడానికి ఒక కారణం అనే మాట ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. టైర్ 2 హీరోలతో సినిమాలు చేస్తోన్న దర్శక నిర్మాతలు పూజా హెగ్డేని హీరోయిన్ గా తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారంట. అయితే ఆమె రెమ్యునరేషన్ మాత్రమే కాకుండా తనతో వచ్చే వారి కోసం ఎక్స్ ట్రా మరో కోటి రూపాయిల వరకు నిర్మాతలకి ఖర్చు చూపిస్తోందనే ప్రచారం నడుస్తోంది. ఆమె చెప్పే లెక్కలకి భయపడి తనని హీరోయిన్ గా తీసుకోవాలనే ప్రయత్నాలు విరమించుకుంటున్నారంట. ఆమె స్థానంలో ప్రస్తుతం రేసింగ్ లో ఉన్న శ్రీలీల, మృణాల్ ఠాకూర్ ని తీసుకోవడం బెటర్ అని అనుకుంటున్నట్లు టాక్. అలాగే నేహాశెట్టి, అనుపమ పరమేశ్వరన్ లాంటి నటీమణులు కూడా స్టార్ యాక్టర్స్ గా వరుస ఆఫర్స్ దక్కించుకుంటూ దూసుకుపోతున్నారు. పూజా హెగ్డే చెబుతోన్న రెమ్యునరేషన్ లెక్కలకి భయపడి నిర్మాతలు ఎవరూ ఆమెని అప్రోచ్ అవ్వడానికి భయపడుతున్నారని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోన్న మాట. మరి ఇందులో వాస్తవం ఎంత అనేది తెలియాలంటే పూజాహెగ్డే టీమ్ రియాక్ట్ అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే.ం

## చీరలో సూపర్ హాట్ షో తో పిచ్చెక్కిస్తోంది



మలయాళం మూవీ పట్టంపోలే తో పదేళ్ల క్రితం సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మాళవిక మోహన్ మెల్ల మెల్లగా సినిమాలు చేసుకుంటూ కెరీర్ లో ముందుకు సాగుతోంది. గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ అమ్మడి టాలీవుడ్ ఎంట్రీ గురించి చర్చ జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు ఈమె నటించిన ఏ ఒక్క తెలుగు సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాలేదు. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రూపొందుతున్న సినిమా లో ఈ అమ్మడు నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు అధికారికంగా అయితే ప్రకటన రాలేదు. ఆ మధ్య మాళవిక మోహన్ కూడా తాను ఒక తెలుగు సినిమాలో నటిస్తున్నట్లు పేర్కొంది. దాంతో అది ప్రభాస్ సినిమానే అంటూ అంతా కూడా బలంగా నమ్ముతున్నారు. తెలుగు లో ఇప్పటి వరకు ఒక్క సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాకున్నా కూడా సోషల్ మీడియాలో హాట్ ఫోటోల కారణంగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ఈ అమ్మడు నిలిచింది అనడంలో సందేహం లేదు. చీర కట్టినా, ఏ ఔట్ ఫిట్ లో అయినా కూడా ఈ అమ్మడు తన అందాల ఆరబోత తో సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి చీర కట్టి కుర్రకారు గుండెల్లో గుబులు రేపే విధంగా క్లీ వేజ్ షో చేసి అందాలతో ఆకట్టుకుంది. మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన చీర ను ధరించిన మాళవిక మోహన్ ఈ ఫోటోలను షేర్ చేసి.. మనీష్ మల్హోత్రా దీపావళి పార్టీ కి హాజరు అవ్వలేక పోయాను. కానీ ఆయన డిజైన్ చేసిన ఈ చీర తో దీపావళి పార్టీ కి రెడీ అయ్యాను అన్నట్లుగా పోస్ట్ చేసింది. బంగారు వర్ణపై చీర లో మాళవిక మెరిసి పోతుంది. ఈ రేంజ్ లో అందంగా కనిపించడం ద్వారా ముద్దుగుమ్మ మాళవిక మరింతగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకులను కూడా మెప్పించడం ఖాయం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈమెను ప్రభాస్ కు జోడీగా ఎప్పుడు ఎప్పుడు చూస్తామా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# నిమ్మగడ్డ వల్లే 'మంగళవారం' తో మెగా అనుబంధం!

మంగళవారం... ప్రస్తుతం ఈ సినిమా ఇండస్ట్రీ వర్గాల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమా యొక్క ట్రైలర్ ను విడుదల చేయడంతో పాటు దర్శక నిర్మాతలకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందని నమ్మకం వ్యక్తం చేశాడు. ఇప్పుడు అల్లు అర్జున్ కూడా మంగళవారం కోసం రాబోతున్నాడు. నవంబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మంగళవారం సినిమా ప్రీ రిలీజ్ వేడుక ను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రీ రిలీజ్ వేడుక కోసం పుష్ప 2 సినిమా షూటింగ్ తో బిజీగా ఉన్న అల్లు అర్జున్ రాబోతున్నాడు. షూటింగ్ కు చిన్న బ్రేక్ ఇచ్చి మరీ మంగళవారం సినిమా కోసం రాబోతున్నట్లుగా యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. అప్పుడు చిరంజీవి, ఇప్పుడు అల్లు అర్జున్ ఈ సినిమా పబ్లిసిటీ కోసం రావడం చాలా మందికి ఆశ్చర్యం ను కలిగిస్తుంది. దర్శకుడు అజయ్ భూపతి గత చిత్రం పెద్దగా ఆడింది లేదు, ఇక హీరోయిన్ పాయల్ రాజ్ పూత్ కూడా అంతగా ఫామ్ లో ఉన్నట్లుగా అనిపించడం లేదు. అయినా కూడా చిరు, బన్నీ వంటి స్టార్స్ ఈ సినిమా పబ్లిసిటీ కి హెల్ప్ చేయడానికి కారణం ఏంటా అంటూ అంత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కోసం చిరు, బన్నీ రావడంకు దర్శకుడు, హీరోయిన్ కారణం కాదు. నిర్మాత అయిన స్వాతి గునుపాటి. ఈమె కి చిరంజీవి చిన్న కూతురు శ్రీజ క్లోజ్ ఫ్రెండ్. అందుకే చిరంజీవి మంగళవారం సినిమా ట్రైలర్ ని విడుదల చేయడం జరిగింది. మరో ఆసక్తికర విషయం ఏమిటంటే తెలుగు వారందరికీ కూడా సుపరిచితుడు అయిన ప్రముఖ వ్యాపారవేత్త నిమ్మగడ్డ ప్రసాద్ కి స్వాతి కూతురు. నిమ్మగడ్డ ప్రసాద్ తో మెగాస్టార్ చిరంజీవికి మరియు అల్లు అరవింద్ కి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆ కారణం వల్ల కూడా స్వాతి మొదటిసారి నిర్మాతగా మారి నిర్మించిన మంగళవారం సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో చిరంజీవి, అల్లు అర్జున్ లు పాల్గొంటున్నారు. అల్లు అర్జున్ మాత్రమే కాకుండా ముందు ముందు నిమ్మగడ్డ తో సన్నిహిత్యం ఉన్న వారు చాలా మందే మంగళవారం కోసం మీడియా ముందుకు వచ్చిన ఆశ్చర్యం లేదు. చిన్న సినిమాకు పెద్ద పబ్లిసిటీ దక్కడంతో ఏ స్థాయి లో ఈ సినిమాకు అది వర్కౌట్ అయ్యేనో చూడాలి.

# సలార్ ట్రైలర్.. ట్విస్ట్ ఏమిటంటే..



నిర్మాణ సంస్థ హొంబెల్ ప్రొడక్షన్స్ వారు ఏమాత్రం తగ్గకుండా సినిమా కు బజ్ పెంచే విధంగా ప్రస్తుతం అడుగులు వేస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నుంచి రాబోతున్న బిగ్గెస్ట్ యాక్షన్ మూవీ సలార్ పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కేజీఎఫ్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా సెప్టెంబర్ లోనే రిలీజ్ కావాల్సింది. కానీ పలు కారణాల వలన సినిమా డిసెంబర్ 22 కు షిఫ్ట్ చేసిన విషయం తెలిసిందే. నిర్మాణ సంస్థ హొంబెల్ ప్రొడక్షన్స్ వారు ఏమాత్రం తగ్గకుండా సినిమా కు బజ్ పెంచే విధంగా ప్రస్తుతం అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో అతిపెద్ద సలార్ కటౌట్స్ నిర్మించే విధంగా ప్రణాళిక రచించారు. ముఖ్యంగా ముంబై ఢిల్లీ లాంటి ప్రధాన నగరాల్లో సినిమా హై రేంజ్ లో కలెక్షన్స్ అందుకోవాలి అని ప్రత్యేకమైన ప్రమోషన్స్ కూడా చేసే విధంగా ఆలోచిస్తున్నారు. అయితే ప్రభాస్ మొత్తానికి విదేశాలనుంచి ఇటీవల తిరుగే హైదరాబాద్కు వచ్చేసాడు. ఇక ప్రభాస్ తోపాటు మరి కొంతమంది సినిమా నటీనటులు అలాగే దర్శకుడు అన్ని భాషల్లో ప్రమోషన్స్ చేయడానికి వెళ్లబోతున్నట్లుగా తెలుస్తోంది. అయితే సినిమాకు ఎంత ప్రమోషన్స్ చేసినా కూడా ట్రైలర్ మాత్రం హై రేంజ్ లో ఉంటేనే బాక్సాఫీస్ ఆఫీస్ వద్ద ఓపెనింగ్స్ కూడా సాలిడ్ గా ఉంటాయి. ఇక ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ ట్రైలర్ను సిద్ధం చేసే పనిలోనే ఉన్నాడు. అయితే ఈసారి ట్విస్ట్ ఏమిటి అంటే టీజర్ తరహాలోనే ట్రైలర్ కూడా కట్ చేస్తున్నట్లు సమాచారం. అంటే పాన్ ఇండియా తరహాలో వివిధ భాషల్లో కాకుండా అందరికీ కనెక్ట్ అయ్యే విధంగా ఒకే ఒక్క ట్రైలర్ ను విడుదల చేయబోతున్నట్లు సమాచారం. దీంతో ఆ ట్రైలర్ ఏ విధంగా ఉంటుందో అని ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. సింపుల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ లోనే దర్శకుడు ట్రైలర్ రెడీ చేసే విధంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇది క్లిక్ అయితే మాత్రం రాబోయే రోజుల్లో ఇలాంటి ట్రైలర్స్ మరిన్ని వస్తాయి అని చెప్పవచ్చు. ఏదేమైనా ట్రైలర్ కోసం మాత్రం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ ఒకటవ తేదీన ట్రైలర్ విడుదల కానుంది. మరి సినిమాపై ట్రైలర్ ఏ రేంజ్ లో అంచనాలను క్రియేట్ చేస్తుందో చూడాలి.